
ఖైరతాబాద్ చౌరస్తాలో పతాకావిష్కరణ చేసి త్రివర్ణ రంగులో ముద్దొస్తున్న చిన్నారిని ఎత్తుకున్న ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో రాజు యాదవ్ తదితరులు


బేగంపేటలో పాల్గొన్న ఎమ్మెల్సీ వాణీదేవి, పీవీ ప్రభాకర్‌రావు


బంజారాహిల్స్ క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి


గౌతంనగర్ చౌరస్తాలో జెండాకు వందన సమర్పణ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి


యూసుఫ్‌గూడలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు మాగంటి వజ్రనాథ్, మామిడాల రాజు, బసవరాజు


కమలాపురి కాలనీ సంక్షేమ సమితి కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న పశ్చిమ మండలం ట్రాఫిక్ ఏసీపీ కట్టా హరిప్రసాద్


రహ్మత్ నగర్ కూడలిలోని గ్రంథాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న హైదరాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కె.ఉపేందర్‌రెడ్డి


నిమ్స్‌లో జాతీయజెండాకు వందనం చేస్తున్న డైరెక్టర్ నగరి బీరప్ప, సిబ్బంది


యూసుఫ్‌గూడలోని ప్రథమ పటాలంలో..

ముువ్వన్నెల జెండా మురిసేలా..


శ్రీరామ్‌నగర్ కూడలిలో చిన్నారులకు కానుకలు అందజేస్తున్న టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ మహ్మద్ అజారుద్దీన్

- ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

బంజారాహిల్స్/యూసుఫ్‌గూడ/బేగంపేట/నిమ్స్/బోరబండ/పంజాగుట్ట/వెంగళరావునగర్/ఖైరతాబాద్/అమీర్‌పేట/ఎర్రగడ్డ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): 79వ స్వాతంత్ర్య వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. వాడవాడలా త్రివర్ణ పతకాలు రెపరెపలాడాయి. ఖైరతాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ వాణీదేవి, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కె.ఉపేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మె ల్యే చింతల రామచంద్రారెడ్డి, కార్పొరేటర్లు పి.విజయారెడ్డి, మన్నె కవితారెడ్డి, వెల్దండ వెంకటేష్, సంగీతాయాదవ్, కొలను లక్ష్మి, టి.మహేశ్వరి జాతీయజెండాను ఎగురవేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేశారు.


బ్రాహ్మణవాడిలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ టి.మహేశ్వరి


సనత్‌నగర్‌లో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ కొలను లక్ష్మి, నాయకుడు ఖలీల్‌బేగ్ తదితరులు


బేగంపేటలో జరిగిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సనత్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కోట నీలిమ, కూన గౌరీశంకర్‌గౌడ్


ఫిలింనగర్‌లో జెండా ఆవిష్కరించిన కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్


బంజారాహిల్స్‌లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి


ఎర్రగడ్డ న్యూ ప్రేమ్‌నగర్‌లో పాల్గొన్న మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహ్మద్ మోసిన్ ఖురేషి, ఎర్ర కృష్ణకుమార్, సర్దార్ ఖాజా పాషా, జహంగీర్ తదితరులు


వెంగళరావునగర్ కాలనీలో పాల్గొన్న పారిశ్రామికవేత్త దేవిరెడ్డి నాగార్జునరెడ్డి, కాలనీ అధ్యక్షుడు చిలకల వెంకటేశ్వరరావు, కాలనీవాసులు


జలమండలిలో జెండాకు వందనం చేస్తున్న ఎండీ అశోక్‌రెడ్డి, ఈడీ మయాంక్ మిట్టల్, టెక్నికల్ డైరెక్టర్ సుదర్శన్, పర్సనల్ డైరెక్టర్ అబ్దుల్ ఖాదర్


ఎల్లారెడ్డిగూడ గంగాధర భక్త సమాజంలో జెండా ఆవిష్కరించిన శ్రవణ్, పాల్గొన్న శంకర్‌రావు, గొంటి శ్రీనివాస్‌యాదవ్ తదితరులు


డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్సిటీలో మాట్లాడుతున్న వీసీ ప్రొఫెసర్. ఘంటా చక్రపాణి


దక్షిణ డిస్కం ప్రధానకార్యాలయంలో జాతీయజెండాకు వందనం చేస్తున్న సీఎండీ ముషారఫ్ ఫరూఖీ


వెంగళరావునగర్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎస్ఆర్‌నగర్ ఏసీపీ రాఘవేందర్‌రావు, ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ పీవీ రవిశేఖర్‌రెడ్డి


భారీ గణపతి ప్రాంగణంలో జాతీయజెండా ఎగురవేసి మాట్లాడుతున్న కార్పొరేటర్ విజయారెడ్డి


జవహర్‌నగర్‌లో పాల్గొన్న దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత, మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్‌రెడ్డి, కార్పొరేటర్ దేదీప్య


ప్రభుత్వ పాఠశాల ఎన్‌సీసీ విద్యార్థులను అభినందిస్తున్న కాంగ్రెస్ నాయకుడు నవీన్ యాదవ్


ఎర్రమంజిల్‌లోని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ కేంద్ర కార్యాలయంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, సంస్థ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి, స్రవంతి, దేవేందర్, గీతానంద్, శరణ్య, రమేష్‌బాబు తదితరులు


శ్రీవారికి పుష్పాభిషేకం చేస్తున్న అర్చకులు

శ్రీనగర్‌కాలనీ ఆలయంలో ముగిసిన పవిత్రోత్సవాలు

బంజారాహిల్స్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): శ్రీనగర్‌కాలనీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు శుక్రవారం ముగిశాయి. ఉదయం స్వామివారికి సుప్రభాతం, ద్వారకుంభారాదన, చతుస్థానార్చన అనంతరం మల్లెలతో సహస్రనామార్చన, మహాపూర్ణాహుతి నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసశర్మ, ధర్మకర్తల మండలి చైర్మన్ అర్జున్‌యాదవ్, సభ్యుడు సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాత నేరస్థులు చట్టాలకు లోబడి ఉండాలి

బాలానగర్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): పాత నేరస్థులపై ప్రత్యేక నిఘా ఉంటుందని, చట్టాలకు లోబడి ఉండాలని బాలానగర్ ఏసీపీ నరేష్‌రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలో ఉన్న ఎంఎస్ఎంఈ ఆడిటోరియంలో బాలానగర్, సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని 34 మంది నేరస్తులతో నిర్వహించిన సమావేశంలో నిందితులకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. సమావేశంలో సీఐ నర్సింహరాజు, డీఐ నక్రం, డీఎస్సై నాగరాజు, క్రైం సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్టీఆర్ మార్గ్‌లో ఆజాదిక శామ్ దేష్ కే నామ్

ఖైరతాబాద్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్టీఆర్ మార్గంలోని హెచ్‌ఎండీఏ ఖాళీ స్థలంలో సికింద్రాబాద్ యువజన కాంగ్రెస్ నాయకుడు సయ్యద్ సొహైల్ ఆధ్వర్యంలో ఆజాదిక శామ్ దేష్ కే నామ్.. సారే జహాసే అచ్ఛా..హిందుస్తాన్ హమారా.. పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని మతాల ప్రతినిధులు పాల్గొని అందరం ఒక్కటేనని నినాదాన్ని చాటారు. కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రూ పాషా, అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.


సొహైల్ నిర్వహించిన కార్యక్రమంలో స్పీకర్ ప్రసాద్, ఖుస్రూపాషా

భెల్ ఎంఐజీ కాలనీలో బోనాలు ప్రారంభం

భెల్‌కాలనీ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): భెల్ ఎంఐజీకాలనీలోని పోచమ్మ తల్లి ఆలయంలో మూడురోజుల పాటు జరిగే బోనాల మహోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఎంఐజీకాలనీ ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న అమ్మవారి ఆలయానికి వందేళ్ల చరిత్ర ఉందని స్థానికులు చెబుతున్నారు. నల్లగండ్ల గ్రామ సరిహద్దుల్లో వెలిసిన పోచమ్మతల్లి గ్రామదేవతగా భక్తులచే పూజలు అందుకుంటుండగా, ఎంఐజీ కాలనీ ఏర్పడడంతో ఈ ఆలయం మరింత ప్రసిద్ధి చెందింది. ఉత్సవాల ప్రారంభం సందర్భంగా శుక్రవారం అమ్మవారికి


విశేష అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

నిత్యపూజలతోపాటు విశేష అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఉదయం విశేష పంచామృతాభిషేకం, సామూహిక నామార్చనలు జరిగాయి. సాయంత్రం సామూహిక సహస్ర కుంకుమార్చనలు జరగగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పోచమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేశారు. పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ కో-ఆర్డినేటర్ ఆదర్శ్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు వివేకానంద, సురేందర్, రవి, రామాంజనేయులు, శ్రీనివాస్, నీలకంఠం, రాజు తదితరులు పాల్గొన్నారు. ఆదివారం బోనాల మహోత్సవం, తొట్టెల ఊరేగింపుతో ఉత్సవాలు ముగుస్తాయి.


అల్లూరి సీతారామరాజు, ప్రొఫెసర్ జయశంకర్ అక్షరజ్యోతి ఉపకార వేతనాలు అందుకున్న విద్యార్థులతో మధురానగర్ సంక్షేమ సమితి ప్రతినిధులు

విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి

వెంగళరావునగర్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతో పాటు అన్నిరంగాల్లో రాణించాలని మధురానగర్ సంక్షేమ సమితి ఉపాధ్యక్షుడు ఎన్‌వీ మనోహర్‌రావు అన్నారు. సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం సాగి రామకృష్ణంరాజు కమ్యూనిటీ హాల్లో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో చదివి అత్యధిక మార్కులు సాధించిన పేద విద్యార్థులు 159 మందికి అల్లూరి సీతారామరాజు, ప్రొఫెసర్ జయశంకర్ అక్షరజ్యోతి పథకం కింద రూ.8.81 లక్షల ఉపకార వేతనాలను చెక్కుల రూపంలో అందజేశారు. పలువురు దాతలు రూ.1.36 లక్షలు ఆర్థిక సహాయం అందించగా, మిగతావి సంక్షేమ సమితి అందించింది. కాలనీలోని డి-108లో నివాసం ఉంటున్న సావిత్రమ్మ భర్త డాక్టర్ బాపిరాజు జ్ఞాపకార్థం మూడు లక్షల రూపాయలను అందించగా వాటిని ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశామని, ప్రతీ సంవత్సరం వచ్చే వడ్డీ ఆధారంగా పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తామని సమితి ప్రధాన కార్యదర్శి కోడె సాంబశివరావు తెలిపారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, కోశాధికారి సుగుణ, సంయుక్త కార్యదర్శి హనుమంతరావు, పారిశ్రామికవేత్త దేవిరెడ్డి నాగార్జునరెడ్డి, మాజీ అధ్యక్షుడు ఆర్.సాంబశివరావు, శేషాచారి, కమలాకర్ రావు పాల్గొన్నారు.

త్రివర్ణ పతాకం రంగుల స్ఫూర్తితో ప్రత్యేక భోజనం

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): త్రివర్ణ పతాకం రంగుల స్ఫూర్తితో రూపొందించిన పండుగ భోజనాన్ని స్టార్ ఆస్పత్రి కాంటీన్‌లో రోగులు, వారి సహాయకులు, సిబ్బందికి ప్రత్యేకంగా వడ్డించారు. రుచికరమైన ఆహారం, దేశభక్తి స్ఫూర్తి కలయికతో ఈ వేడుక ఆనందాన్ని పంచి, ఐక్యతను పెంపొందించిందని ఆస్పత్రి సీఈఓ డాక్టర్ రాహుల్ మెడక్కర్ పేర్కొన్నారు.


ప్రత్యేక భోజనం


బేగంపేట కుందన్‌బాగ్ అపార్ట్‌మెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా యూత్ ఇన్‌చార్జ్ మహేందర్, తదితరులు


బచ్‌పన్ స్కూల్లో నిర్వహించిన వేడుకల్లో పాఠశాల డైరెక్టర్లు మురళీధర్‌రెడ్డి, ఇందుమతి


వెంగళరావునగర్‌లోని నలంద విద్యాసంస్థల ఆవరణలో జాతీయజెండా ఎగురవేసి మాట్లాడుతున్న డైరెక్టర్ మంతెన సూర్యనారాయణ కళ్యాణ్ వర్మ


జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ యాదవ్

శాకాహారం ఆరోగ్యకరం

● ఎమ్మెల్యే శ్రీనివాస్‌యాదవ్

రాంగోపాల్‌పేట్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): శాకాహారమే ఆరోగ్యానికి శ్రేయస్కరమని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సికింద్రాబాద్ ప్యాట్నీ వద్ద పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ మూవ్‌మెంట్ అధ్వర్యంలో శుక్రవారం శాకాహారంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జెండా ఊపి ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. పోషక విలువలు కలిగిన ఆకుకూరలు, పండ్లు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు అరుణ శ్రీనివాస్‌గౌడ్, మల్లికార్జున్‌గౌడ్, నిర్వాహకులు కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి అంజనేయులు, నాయకులు పాల్గొన్నారు.


జంపన ప్రతాప్‌తో కేకు కట్ చేయిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

ఘనంగా జంపన ప్రతాప్ జన్మదిన వేడుకలు

బోయినపల్లి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంపన ప్రతాప్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముప్పిడి మధుకర్ ఆధ్వర్యంలో కంసారి బజార్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రతాప్‌తో కేకు కట్ చేయించారు. అదే విధంగా ప్రతాప్ అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు బల్వంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఒకటో వార్డు అధ్యక్షుడు మారుతీగౌడ్, వరదరాణి, నరేందర్, ప్రభుకుమార్‌గౌడ్, అశోక్, కరణ్ సింగ్, వరా కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మారేడుపల్లిలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

మారేడుపల్లి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): వెస్ట్ మారేడుపల్లిలో శనివారం సాయంత్రం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్టు కంటోన్మెంట్ యాదవ సంఘం అధ్యక్షుడు సంతోష్‌యాదవ్ తెలిపారు. వేడుకలకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

అన్నదానానికి విరాళం

చిలకలగూడ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): గాంధీ ఆస్పత్రిలో రోగుల సహాయకులకి భోజన వసతి కల్పిస్తున్న జనహిత సేవా సమితికి ఆలిండియా రిటైర్డ్ రైల్వే మెన్ ఫెడరేషన్ ప్రతినిధులు తమ వంతుగా రూ.10వేల విరాళాన్ని శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో జోనల్ కార్యదర్శి యుగంధర్, సికింద్రాబాద్ డివిజన్ అధ్యక్షుడు బాబురావు, గోపాల్ నాయుడు పాల్గొన్నారు.


సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

సామూహిక కుంకుమార్చన

చిలకలగూడ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని మెట్టుగూడ అయ్యప్ప స్వామి ఆలయంలో లలితా సహస్రపారాయణం, సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.


పార్శీల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్ ప్యారడైజ్ వద్ద గల ఆలయంలో ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటున్న పార్శీలు.
- రాంగోపాల్‌పేట్, ఆంధ్రజ్యోతి

అనారోగ్యంతో గుర్తు తెలియని వ్యక్తి మృతి

మారేడుపల్లి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మారేడుపల్లి పీఎస్ పరిధిలో గురువారం రాత్రి జరిగింది. సీఐ వెంకటేశం తెలిపిన వివరాల ప్రకారం.. జూబ్లీ బస్‌స్టేషన్ చౌరస్తాలో గుర్తు తెలియని వ్యక్తి(56) ఫుట్‌పాత్‌పై మృతి చెంది ఉన్నాడు. అనారోగ్యంతో మృతి చెందినట్లు గుర్తించిన మారేడుపల్లి పెట్రోలింగ్ పోలీస్ సిబ్బంది గాంధీ మార్చురీకి తరలించారు. సమాచారం కోసం మారేడుపల్లి పోలీసులను సంప్రదించాలని వారు కోరారు.


పోటీల్లో పాల్గొన్న వినోద్, బద్రీనాథ్

సత్తా చాటిన హైదరాబాద్ సెయిలర్లు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): చెక్ రిపబ్లిక్‌లో జరిగిన ప్రపంచ చాంపియన్‌షిప్‌లో నగరానికి చెందిన సెయిలర్లు వినోద్, బద్రీనాథ్ సత్తా చాటారు. వివిధ దేశాలకు చెందిన 104 మంది సెయిలర్లు తలపడిన ఈ పోటీల్లో అండర్-17 క్యాడెట్ విభాగంలో అద్భుత ప్రదర్శన కనబరిచి రెండో స్థానాన్ని సాధించారు. సికింద్రాబాద్‌లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న ఈ ఇరువురు హుస్సేన్‌సాగర్‌లోని యాచ్ క్లబ్‌లో ప్రధాన కోచ్ సుహీం షేక్ వద్ద శిక్షణ తీసుకుంటున్నారు.


తిరుమలగిరి వనిత ఎన్‌క్లేవ్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్


ఆర్ఆర్‌సీ మైదానంలో జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో ఆర్‌పీఎఫ్ బలగాల గౌరవ వందనం స్వీకరిస్తున్న దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ


దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో నిర్వహించిన పంద్రాగస్టు వేడుకల్లో ఆకట్టుకున్న వివిధ రకాల విన్యాసాలు


సీతాఫల్‌మండి క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్


గుడ్‌విల్ హోటల్ వద్ద జాతీయ జెండాకు వందనం చేస్తున్న బీజేపీ మహాకాళి జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్


రసూల్‌పురాలోని హైదరాబాద్ మెట్రో రైల్ భవన్‌లో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి


కలెక్టర్ హరిచందన చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న మారేడుపల్లి ఎమ్మార్వో భీమయ్యగౌడ్


సీతాఫల్‌మండి చౌరస్తాలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్

త్రివర్ణ శోభితం


ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శన


బొడ్డనగర్ పార్శీగుట్టలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ సికింద్రాబాద్ ఇన్‌చార్జి సంతోష్‌కుమార్


బోయినపల్లిలోని పోలీస్ స్టేషన్ చౌరస్తా వద్ద జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

● వాడవాడలా జాతీయ జెండా ఆవిష్కరణ
● పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు
● ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

జోన్ బృందం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం లష్కర్ పురవీధులు కళకళలాడాయి. సికింద్రాబాద్, కంటోన్మెంట్, సనత్‌నగర్ జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రైవేట్ విద్యా సంస్థలు, బస్తీలు, కాలనీల్లో మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. ఆయా ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో రాజకీయ ప్రముఖులు, ఉన్నతాధికారులు పాల్గొని జాతీయ జెండాకు వందన సమర్పణ చేశారు. చిన్నారులు స్వతంత్ర సమరయోధుల వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆయా చోట్ల నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఆర్ఆర్‌సీ మైదానంలో రైల్వే జీఎం సంజయ్‌కుమార్‌శ్రీవాస్తవ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ నిర్వహించిన కమాండో షో, డాగ్ షోలు అందరిని ఆకట్టుకున్నాయి. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనీయులకు, అమరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పద్మారావుగౌడ్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎన్.శ్రీగణేష్, దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ, అదనపు జీఎం సత్యప్రకాశ్, మెట్రో రైలు హైదరాబాద్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ ఇన్‌చార్జి సంతోష్‌కుమార్, కాంగ్రెస్ సనత్‌నగర్ ఇన్‌చార్జి కోట నీలిమ, కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యురాలు బాణుక నర్మద, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, సాద కేశవరెడ్డి, రామకృష్ణ, జైప్రకాష్, బోయినపల్లి ఏఎంసీ చైర్మన్ ఆనంద్‌బాబు తదితరులు పాల్గొన్నారు.


స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్న కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్


తిరుమలగిరిలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్ భిక్షపతి


నెక్లెస్ రోడ్‌లోని రైల్వేస్టేషన్‌లో నిర్వహించిన బ్రాస్ బ్యాండ్ ప్రదర్శనలో పాల్గొన్న ఆర్‌పీఎఫ్ సిబ్బంది


కలాసీగూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు షూ, సాక్స్ అందజేస్తున్న కార్తిక్ దివ్యా దంపతులు


బోయినపల్లి మార్కెట్ యార్డులో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న చైర్మన్ ఆనంద్‌బాబు


సీతాఫల్‌మండిలో జెండా వందనం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి


ముత్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నల్లగుట్టలో 300 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు


మహాత్మాగాంధీనగర్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు, బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు రామకృష్ణ


కళాసీగూడలో పంద్రాగస్టు వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు కోట నీలిమ


మహాకాళి పోలీస్‌స్టేషన్‌పై జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఏసీపీ సైదయ్య


పాన్‌బజార్‌లోని డివిజన్ డెవలప్‌మెంట్ కార్యాలయం వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాంగోపాల్‌పేట్ కార్పొరేటర్ చీర సుచిత్ర


భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఆలకుంట హరి


ఆరేవెల్లి ఎన్‌క్లేవ్‌లో మహిళలతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న బోర్డు సివిలియం నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద


నామాలగుండు చౌరస్తాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న టీడీపీ సికింద్రాబాద్ ఇన్‌చార్జి శ్రీనివాస్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు జీవీ కృష్ణ


అడ్డగుట్టలోని మహ్మదీయ మజీద్ వద్ద జాతీయ జెండా ఎగురవేసిన ముస్లిం సోదరులు

ఎన్టీఆర్ మార్గ్‌లో ఆజాదీకా శామ్ దేష్ కే నామ్

ఖైరతాబాద్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్టీఆర్ మార్గంలోని హెచ్ఎండీఏ ఖాళీ స్థలంలో సికింద్రాబాద్ యువజన కాంగ్రెస్ నాయకుడు సయ్యద్ సోహైల్ ఆధ్వర్యంలో ఆజాదీకా శామ్ దేష్ కే నామ్.. సారే జహాసే అచ్ఛా..హిందూస్తాన్ హమారా.. పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని మతాల ప్రతినిధులు పాల్గొని అందరం ఒక్కటేనని నినాదాన్ని చాటారు. కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రూ పాషా, అఫ్జల్ పాల్గొన్నారు.


సోహైల్ నిర్వహించిన కార్యక్రమంలో స్పీకర్ ప్రసాద్, ఖుస్రూపాషా

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం

● కుషాయిగూడ ఏసీపీ వెంకట్‌రెడ్డి

నేరేడ్‌మెట్ ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదపడతాయని కుషాయిగూడ ఏసీపీ వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం నేరేడ్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శివానగర్‌లో 38 కమ్యూనిటీ సీసీ కెమెరాలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమన్నారు. సీసీ కెమెరాలు రాత్రి పగలు పనిచేస్తాయని, నేరాలు అదుపు చేయడానికి సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజ లు అప్రమత్తంగా ఉండాలన్నారు. డ్రగ్స్‌ను అరికట్టడంలో అందరు సహకరించాలని ఆయన కోరారు. ప్రతి కాలనీలో కమ్యూనిటీ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రజల సహకారంతో నేరాలను అరికడతామన్నారు. కార్యక్రమంలో నేరేడ్‌మెట్ సీఐ సందీప్‌కుమార్, అడ్మిన్ ఎస్ఐ చంద్రశేఖర్, ఎస్ఐలు, ఏఎస్ఐలు, పోలీసు సిబ్బంది, శివానగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అంజయ్య ఇతర నాయకులు స్థానికులు పాల్గొన్నారు.


శివానగర్‌లో సీసీ కెమెరాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న కుషాయిగూడ ఏసీపీ వెంకట్‌రెడ్డి తదితరులు

అలరించిన సంగీత సాహిత్య సమ్మేళనం

చిక్కడపల్లి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ శాస్త్రీయ సంగీత గాయకుడు శ్రీనివాస్‌యాదవ్ అన్నమయ్య త్యాగరాజస్వామి తదితర వాగ్గేయకారుల సంకీర్తనలు కృతులను మధురాతిమధురంగా ఆలపించారు. త్యాగరాయగానసభలో శాస్త్ర సంగీత సాహిత్య సమ్మేళనం వెంపటి లక్ష్మీశ్రీనివాస్ శాస్త్రి స్మారక నిధి ఆధ్వర్యంలో జరిగింది. కాగా, ప్రఖ్యాత నాట్యాచారులు వెంపటి చినసత్యం కుమార్తె ప్రముఖ నాట్యగురువు బాలాత్రిపురసుందరి శిష్యబృందం కూచిపూడి నృత్యప్రదర్శనలో పలు అరుదైన అంశాలు వాగ్గేయకారుల కీర్తనలు చూడముచ్చటగా ప్రదర్శించారు. ఈశ్వర ప్రసాద్, శ్రీనివాస్ యాదవ్, బాలాత్రిపురసురందరిలను నృత్యశిరోమణి, అభినవ సంకీర్తన ఆచార్య, కూచిపూడి కళారత్న బిరుదులతో సత్కరించారు.


కళాకారులను సత్కరిస్తున్న అతిథులు


రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువకులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న రియల్ విజన్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు

లయన్స్ క్లబ్ మెగా రక్తదాన శిబిరం

ఉప్పల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఉప్పల్‌లో లయన్స్ క్లబ్, రియల్ విజన్ ఫౌండేషన్‌లు సంయుక్తంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవమైంది. శుక్రవారం జరిగిన ఈ రక్త దాన శిబిరంలో 200 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రియల్ విజన్ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్స్ బాలాజీ, సతీష్‌లు మాట్లాడుతూ ప్రతి ఏటా రక్తదాన శిబిరం నిర్వహించడంతో పాటు అనాథ బాలలకు, ఆశ్రమాలకు ఆర్థిక సాయం కూడా అందిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో రియల్ విజన్ అధినేతలు ఎల్లా గౌరీపతిరావు, జెక్క బాలాజీ, సతీష్‌గౌడ్, ఎల్లా కృష్ణ, లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.


పసుపు కొమ్ములతో అమ్మవారికి అర్చన చేస్తున్న మహిళలు

పసుపు కొమ్ములతో అమ్మవారికి అర్చన

మచ్చబొల్లారం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మచ్చబొల్లారం డివిజన్ పరిధి శ్రీ సాయి సూర్య ఎన్‌క్లేవ్ ఫేస్-2లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సమేత నగరేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ఒక వెయ్యి ఒక వంద పదహారు పసుపు కొమ్ములతో అర్చన చేశారు.. ఘనంగా నిర్వహించిన అర్చన కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి కుంకుమార్చన, లలితా సహస్ర పారాయణం నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.